Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143




Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 97 | Saturday 15.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 97 | శనివారం 15. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మితే...

# ఖబర్దార్

: ఆర్. కృష్ణయ్య




కాచిగూడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** అంతర్జాతీయ స్థాయి కి అనుగుణంగా ఉన్న గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబర్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం

మిగతా 2 లో

## సంక్షేమ కార్యక్రమాల అమల్లో...

# వివక్ష ఉండదు

## గ్రూపు రాజకీయాలు వద్దు..



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో సోమవారం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని ఆదేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని.. పర్యటనల సంఖ్య ఇంకా పెరగాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని సూచించారు. ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని చెప్పారు. తాను ఈ విషయాన్ని చెబితే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వవద్దని తాను చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

**వివక్ష ఉండదు.. :** సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వైసీపీ నేతలను దరిచేరనివ్వద్దని చెప్పారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని అన్నారు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన నేతల వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందజేయాలని కోరారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామని మాటిచ్చారు. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు చైర్మన్‌లను నియమిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**నామినేటెడ్ పదవులపై చర్చ..**

'నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదవులు తీసుకున్నట్లు కాదు... ఎన్నికల్లో ప్రభావం

మిగతా 2 లో

## రాష్ట్రంలో అభివృద్ధి పనులు...

# పరుగులు పెడుతున్నాయి

### టమాటా జ్యూస్ ఫ్యాక్టరీపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



కర్నూలు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** భూ సమస్యలతో టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం నాలుగు నెలలుగా ఆలస్యం అయ్యిందని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆరు నెలల్లో టమాటా ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. మళ్లీ సీఎం చంద్రబాబు చేతుల మీదుగానే ప్రారంభిస్తామని చెప్పారు. రూ. 11 కోట్లతో టమాటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక రోజుకు 15 టన్నులు ప్రాసెసింగ్ అవుతుందన్నారు. టమాటాతో పాటు ఈ యూనిట్‌లో ఇతర పండ్ల ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసుకోవచ్చని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఇక నుంచి రైతులు గిట్టుబాటు

మిగతా 2 లో

## నేత్ర పర్వంగా శ్రీ లక్ష్మీనృసింహుని...

# కళ్యాణం..!

### తిలకించిన వేలాది మంది భక్తజనం..

### పట్టు వస్త్రాలు సమర్పించిన నారా లోకేష్ దంపతులు



మంగళగిరి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ప్రధాన ఘట్టమైన శ్రీ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత వేలాది మంది భక్తుల సమక్షంలో అంగర ంగ వైభవంగా జరిగింది. అఖిలాండ బ్రహ్మాండకోటి నాయకుడు అచ్యుతుడు, అనంతుడు,

మిగతా 2 లో

## "మనం నిలబడ్డాం...

# పార్టీని నిలబెట్టాం

### మనం నిలదొక్కుకోవడమే కాదు...

### నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం

### నేడు జనసేన 12వ ఆవిర్భావ సభ

### పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద జయకేతనం సభ

### పవన్ కల్యాణ్ ఆవేశపూరిత ప్రసంగం



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడ వద్ద నిర్వహించారు. ఈ సభలో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. 2014లో అన్నీ తానై పార్టీ పెట్టానని, అనేక కష్టాలను ఎదుర్కొని ప్రస్థానం

మిగతా 2 లో

## నా తమ్ముడు ఏ రోజు ఏ వేషం వేయాలో...

# ఆ వేషం వేస్తాడు



### : పవన్ పై కేఏ పాల్ సెటైర్లు - పవన్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాడన్న పాల్

### చర్చిలపై జీవోను వ్యతిరేకిస్తున్నట్టు వెల్లడి - మతాల మధ్య చిచ్చు పెట్టవద్దని హితవు.

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రముఖ క్రైస్తవ ప్రబోధకుడు కేఏ పాల్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. పవన్ కళ్యాణ్ రాజకీయంగా అవకాశవాదిగా వ్యవహరిస్తున్నారని, ఆయన సిద్ధాంతాలు మారుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ఒకవైపు సనాతన ధర్మాన్ని అనుసరిస్తున్నానని చెబుతూనే,

మిగతా 2 లో

## సమస్యలను ఎత్తిచూపితే...

# సస్పెండ్ చేస్తారా..?

### : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బడంగ్ పేట్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని ఆమె ఆందోళ... ారు.

మిగతా 2 లో

# సంపాదకీయం

## ఇండియాలో సైతం అక్రమ వలసలపై కఠిన చట్టం

అక్రమంగా దేశంలోకి చొరబడడం.. వారి ప్రాబల్యం పెరిగిన వెంటనే స్థానికులపై దాడులకు తెగబడడం అక్రమ వలసదారులకు సర్వసాధారణం అయిపోయింది. ముఖ్యంగా.. మయన్మార్, బంగ్లా దేశ్ నుంచి దేశంలోని అక్రమంగా చొచ్చుకు వస్తున్న అక్రమ వలసలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానికంగా రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తున్న ఆయా వర్గాలు.. అంతర్గత భద్రతకు ముప్పుగా మారాయి. కొన్ని సరిహద్దు రాష్ట్రంలోని పాలకులు వారి ప్రవేశాల్ని అనుమతిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా? ఇప్పటి వరకు సమర్థనీయమైన చర్యలు మాత్రం చేపట్టిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలోనే.. కేంద్ర ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కపాదం మోపేందుకు సిద్ధమైంది. వారిని తిరిగి ఆయా దేశాలకు తరలించేందుకు కసరత్తులు చేస్తోంది.దేశంలో అక్రమ వలసలపై చర్యలను ముమ్మరం చేస్తూ కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్యల్ని వేగవంతం చేశాయి. వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు సహా ఇతర చొరబాటుదారులను గుర్తించి, వారిని బహిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే అంశంపై గత నెలలో స్పందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. నకిలీ పత్రాల ద్వారా బంగ్లాదేశ్, రోహింగ్యా అక్రమ వలసదారులకు సాయపడుతున్న నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారి ప్రవేశాన్ని కష్టతరం చేసే కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు గత మూడు నెలలుగా దేశవ్యాప్తంగా వందలాది మంది అక్రమ బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను గుర్తించారు. వారిని అరెస్టులు చేస్తూ.. నిర్బంధంలోకి తీసుకుంటున్నారు.జనవరి మొదటి వారంలో దిల్లీ పోలీసులు నిర్వహించిన సోదాల్లో.. దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఎనిమిది మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు? వీరంతా 2012 నుంచి దేశంలో దర్జాగా నివసిస్తున్నట్లు గుర్తించారు. దిల్లీ పోలీసులు సౌత్ వెస్ట్ డిస్ట్రిక్ట్ లో వెరిఫికేషన్ డ్రైవ్ నిర్వహించగా.. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్న మరో ఐదుగురు బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. మార్చి 11న చొరబాటుదారుల కోసం మరోమారు సోదాలు నిర్వహించగా.. మరికొంత మంది బంగ్లాదేశ్ ముస్లింలు బయటపడ్డారు. వీరంతా.. నకిలీ పత్రాలను సృష్టించి దేశంలో అక్రమంగా ప్రవేశించినట్లుగా గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా దిల్లీలో అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించేందుకు ఆపరేషన్ ప్రారంభించాలని పోలీసులను ఆదేశించిన తర్వాత పోలీసులు దేశ రాజధాని అంతటా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధానిలో నివసిస్తున్న అనేక మంది అక్రమ వలసదారులు ఈ ప్రాంతంలో తీవ్రమైన నేర కార్యకలాపాలతో ముడిపడి ఉన్నట్లు ఈ సోదాల్లో వెల్లడైంది.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు 15 మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. వారు వ్యభిచారం కోసం మైనర్ బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే.. మార్చి 10న మహారాష్ట్రలోని థానేలోని సెషన్స్ కోర్టు ఒక బంగ్లాదేశ్ జాతీయుడిని దేశంలోకి అక్రమంగా ప్రవేశించి నివసిస్తున్నందుకు దోషిగా నిర్ధారించింది. 1946 నాటి విదేశీయుల చట్టంలోని సెక్షన్ 14 కింద అతను దోషిగా తేలింది. విచారణలో, అతను తాను బంగ్లాదేశ్ జాతీయుడినని, ఒక ఏజెంట్‌కు రూ. 20,000 చెల్లించి భారతదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినట్లుగా అంగీకరించాడు.ఇలా.. ఒకటి రెండు చోట్ల కాదు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లింలు భారీ ఎత్తున నివసిస్తున్నట్లు నిఘా వర్గాలు, భద్రతా దళాలు అంచనాకు వచ్చాయి. వీరంతా.. వివిధ నేరాల్లో పాల్గొంటూ.. దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కేంద్రం అనుమానిస్తోంది. ఈ కారణంగా.. అమెరికా ప్రభుత్వం నిర్వహించినట్లుగా దేశ వ్యాప్తంగా విస్తృతంగా సోదాలు నిర్వహించి, అక్రమ వలసదారుల్ని దేశం నుంచి తరిమేయాలని చూస్తున్నారు. ఇందుకోసం.. అక్రమ వలసదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయడం, వారిని ప్రత్యేక నిర్బంధ కేంద్రాలకు తరలించాలని చూస్తోంది. మరోవైపు.. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం ద్వారా, అక్రమ ప్రవేశాలను నిరోధించడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం.. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మించడం, వలసదారులు బోర్డర్ దాటకుండా నిరోధించేందుకు చర్యలు చేపడుతోంది.దేశంలోని అక్రమ వలసలను నియంత్రించేందుకు, విదేశీయుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టంతో ముందుకు వచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లులో అక్రమ వలసల్ని నిరోధించేందుకు చర్యలు చేపట్టింది. ఈ బిల్లును మార్చి 11, 2025న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఇందులో.. అక్రమ వలసల నిరోధానికి.. కఠిన శిక్షలు అమలు చేయాలని సూచించారు. అందులో భాగంగా.. పాస్‌పోర్టు లేదా వీసా లేకుండా భారత్‌లోకి ప్రవేశించే విదేశీయులకు రూ.5 లక్షల వరకు జరిమానా, ఐదేళ్ల జైలుశిక్ష విధించేందుకు న్యాయస్థానాలకు అవకాశం కల్పించారు. అలాగే.. డాక్యుమెంట్లు ఫోర్జరీ చేసి ప్రవేశించే వారికి ఏడేళ్ల వరకు జైలుశిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించేలా.. చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. దాంతో పాటే.. విదేశీయుల రాకపోకలు, నివాసం, పర్యటనలను పర్యవేక్షించేందుకు కేంద్రానికి పూర్తి అధికారం ఉంటుందని ఈ బిల్లు ద్వారా కేంద్రం స్పష్టం చేసింది.

# సంక్షేమ కార్యక్రమాల అమల్లో...



చూపించాలి. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తాం. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఆ పథకంపై ఫోకస్ పెట్టాలి.. :** 'సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానం. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి. 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్‌టాప్‌ల ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలు లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. మూడు పార్టీల నేతలు, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు.

**నేడు వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం... సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించారు. రేపు (మార్చి 15) అమరావతిలోని వెంకటపాలెంలో జరగనున్న శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి రావాలంటూ సీఎంను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతేగాకుండా, సీఎం చంద్రబాబుకు స్వామివారి ప్రసాదం అందజేశారు. వెంకటపాలెంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కల్యాణం ఏర్పాట్ల గురించి బీఆర్ నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్ బీఆర్ నాయుడుకు, టీటీడీ బోర్డు సభ్యులకు సూచించారు. కాగా, చంద్రబాబును కలిసిన వారిలో టీటీడీ పాలకమండలి సభ్యులు, టీటీడీ ఈవో, జేఈవో కూడా ఉన్నారు.

# "మనం నిలబడ్డాం...




కొనసాగించానని వెల్లడించారు. 2019లో ఎన్నికల్లో పోటీ చేశామని... ఓడిపోయినా అడుగు ముందుకే వేశామని అన్నారు. "మనం నిలబడ్డాం... పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం... మనం నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు, జబ్బలు చరిచారు, తొడలు కొట్టారు, మన ఆడపడుచులను అవమానించారు, ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయం అని మన జనసైనికులు, వీరమహిళలు అడిగితే, గొంతెత్తితే వాళ్లపై కేసులు పెట్టారు, జైళ్లలో పెట్టారు. నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న టీడీపీ నాయకుడ్ని అక్రమ కేసుల్లో జైల్లో బంధించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, వారి సీనియర్ నేతలను రోడ్డు మీదికి రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడ్ని అయితే వారు తిట్టని తిట్టు లేదు, చేయని అవమానం లేదు, చేయని కుట్ర లేదు. అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి చరిచిన ఆ తొడలను బద్దలు కొట్టాం. ఏపీ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలతోటి, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతోటి అడుగుపెట్టాం. దేశం అంతా తలతిప్పి చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించాం... ఇవాళ జయకేతనం ఎగరేస్తున్నాం.... జై జనసేన" అంటూ పవన్ ప్రసంగించారు.

# నేత్ర పర్వంగా శ్రీ లక్ష్మీనృసింహుని...

సనాతనుడు, అయిన శ్రీ నృసింహుని కళ్యాణాన్ని తిలకించి భక్తకోటి తరించి పోయింది. దేవస్థానానికి ఉత్తర దిశగా ఉన్న ప్రాంగణంలో సర్వ పరిమళాలను వెదజల్లుతూ సకల పుష్పాలంకరణల తో దీదీప్యమానంగా వెలిగిపోతున్న కళ్యాణ మండపం పై వేద పండితుల, పురోహితుల, సర్వమంగళ వాయిద్యాలు, నడుము నరసింహుని కళ్యాణం వైఖానస, ఆగమ శాస్త్రానుసారం అత్యంత రమణియంగా నేత్రపర్వంగా సాగింది. బ్రహ్మోత్సవాలలో మధుర ఘట్టమైన కళ్యాణానికి కొద్దిగా ముందు అనగా గురువారం రాత్రి శ్రీవారు పెళ్లి కుమారుని శోభతో చంద్రప్రభ వాహనంపై గ్రామోత్సవానికి వెళ్లి వస్తూ రాత్రి సమయాన రథసాల మలుపు వద్ద పుష్పక విమానంపై తనకు ఎదురొచ్చిన నూతన పెండ్లి కుమార్తెలు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో సాంప్రదాయంగా ఎదురు కోల ఉత్సవంలో పాల్గొన్నారు. తమ కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు వేచి ఉన్న భక్తజనుల హృదయాలను పరవశింపజేస్తూ శ్రీవారు అమ్మవార్లు కళ్యాణ మండపానికి చేరుకున్నారు. అప్పటికి సమయం గురువారం అర్ధరాత్రి అయింది. ఆలయ అర్చకులు మండపంపై విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. అనంతరం శ్రవణానంద కరమైన మంగళ వాయిద్యాలు వైఖాన స్తోత్రాల వేద పఠనం, భక్తజనుల గోవింద నామ స్మరణలతో మండపం మారుమోగుతుండగా కళ్యాణ యాగ్నీకులు ప్రధాన అర్చకులు శ్రీమాన్ దీవి అనంతపద్మ నాభచార్యులు శ్రీమాన్ మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు ఉత్సవమూర్తులను పెళ్లి పీటల మీద ఆశీలను గావించారు. కళ్యాణ వ్యాఖ్యాతగా గుంటూరు హిందూ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమాన్ దీవి నరసింహ దీక్షితులు వ్యవహరించారు. వివాహ వేడుకలు గురువారం అర్ధరాత్రి దాటి శుక్రవారం వేకువజామున ప్రారంభమైంది. ముందుగా శ్రీవారికి పాదుకులను కడిగి మధుపర్క నివేదన చేశారు. అనంతరం శ్రీ స్వామివారికి ఉభయ దేవీరులకు రక్షాబంధనం గావించారు. శుభప్రద్యుడు స్వభావ, లావణ్య రత్నాకరుడు అఖిల లోక పవిత్ర గోత్రుడు అయిన శ్రీ మహా విష్ణువు కోసం బృగు మహర్షి సంకల్ప తనయ భార్గవ గోత్రజ అయిన శ్రీదేవిని, కశ్యప ప్రజాపతి సంకల్పత తనయి కాశ్యపస గోత్రమైన భూదేవిని పెళ్లి కుమార్తెలుగా సంకల్పించి కన్యావరణాలు జరిపించారు. తదుపరి స్వామి వారి కర కమలములతో అమ్మవార్లకు, అమ్మవార్ల కరకమలములతో స్వామివారి శిరస్సుపై జీలకర్ర, బెల్లం ఉంచారు. కన్యాం కనక సంపన్న%శీ% అంటూ పురోహితా చార్యులు మహా సంకల్పాన్ని పఠిస్తూ కన్యాదానం చేశారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన మహిళలందరికీ జన్మజన్మలకు సువాసినీ జన్మ కలగాలని కోరుతూ మాంగల్య పూజలు నిర్వహించారు. అనంతరం భక్త కోటి కరతాల ధ్వనుల నడుమ వేదఘోష జరుగుతుండగా లోక కళ్యాణం కోసం శ్రీవారి తరుపున అర్చక స్వాములు అమ్మవార్లకు మాంగల్య ధారణ గావింప చేశారు. ఆ వెంటనే శ్రీ స్వామివారికి యజ్ఞోపవీత ధారణ చేశారు. శ్రీ స్వామి వారి తరపున శేకూరు గ్రామ వాస్తవులు వాసిరెడ్డి జయ దత్తు, ప్రభునాథ్ లు కళ్యాణ మహోత్సవానికి శాశ్వత కైంకర్య పరులుగా వ్యవహరించారు. అమ్మవార్ల తరపున మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సేవా సంఘం ప్రతినిధులు అవ్వారు శరత్ బాబు నూతన వధూవరులకు మధుపర్కాలు మంగళ సూత్రాలను సమర్పించారు. యాగ్నిక బ్రహ్మగా దేవి తిరుమల సత్యప్రసాద్ వ్యవహరించారు మంగళగిరి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి శ్రీ స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. దీంతో కళ్యాణ వేదిక ప్రాంగణం భక్తులతో క్రిక్కిరిసిపోయింది.

**కళ్యాణ మహోత్సవానికి నారా లోకేష్ దంపతులు**

ఈ శ్రీ లక్ష్మీనరసింహుని పుణ్యక్షేత్రంలో ప్రధాన ఘట్టమైన కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బ్రాహ్మిని దంపతులు హాజరై తిలకించారు. లోకేష్ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ , బ్రాహ్మణి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వాళ్లకు పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కళ్యాణ మహోత్సవంలో పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుత్తికొండ ధనుంజయరావు సహాయ కార్యదర్శి మునగపాటి వెంకటేశ్వరరావు సభ్యులు తిరువీధుల కిరణ్ దామర్ల మోహన్ తదితరులు కూర్చున్నారు. చివరగా అక్షత రూపనలు ఉత్సాహ పూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నల్లూరి శ్రీరామచంద్ర భట్టాచార్యులు, అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, పరాశరం బలరామ కృష్ణమాచార్యులు వేదాంతం వేణుగోపాల వాసుదేవా భట్టర్ తదితరులు సహకరించారు. కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి సహాయ కమిషనర్ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి ఏర్పాట్ల ను పర్య వేక్షించారు. ఇంకా ఈ కళ్యాణ మహోత్సవానికి టిడిపి నేతలు నంద%శీ%, అబద్దయ్య, పోతినేని శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకి దేవి, గోవాడ రవి ఇంకా పలువురు కూటమి నేతలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సీఐలు ఎస్సైలు పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సమస్యలను ఎత్తిచూపితే...

సమస్యలను ప్రస్తావించకుండా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుడేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ...

పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి పనులు...



ధర లేక టమాటాను రోడ్లమీద పారబోసే పరిస్థితి ఉండదని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈ ఐదేళ్లలో ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రూ.30 వేల కోట్ల పెట్టుబడులు రావాలని సీఎం చంద్రబాబు నుంచి అదేశాలు వచ్చాయని అన్నారు. ఓర్వకల్లులో స్టీల్ ఫ్యాక్టరీని వచ్చే నెల 19వ తేదీన సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు. ఇతర పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ అనేది.. ఇండియా మ్యాప్‌లో కనిపించేది కాదని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# నా తమ్ముడు ఏ రోజు ఏ వేషం వేయాలో...



మరోవైపు చర్చిలో బాప్తిస్మం తీసుకున్నానని చెప్పడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమని పాల్ విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే పవన్ కళ్యాణ్ ఇలాంటి వేషాలు వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. "పవన్ కళ్యాణ్ పుట్టుక నుంచి సనాతన వాది కదా! పవన్ కళ్యాణ్ మొన్నటి వరకు నేను బీఫ్ తిన్నాను మా నాన్న బీఫ్ తిన్నాడు అన్నాడు. మరి సనాతన వాది బీఫ్ తింటాడా... ముస్లిం వేషం వేస్తాడా...? జోర్డాన్ లో చర్చికి వెళ్లి నేను బాప్తిస్మం పొందాను అన్నాడు... నువ్వు పుట్టుకతోనే సనాతన వాదివి అయితే బాప్తిస్మం ఎలా తీసుకుంటావా? నా తమ్ముడు (పవన్ కళ్యాణ్) ఎప్పుడూ సెక్యులరే... ఏ రోజు ఏ వేషం వేయాలో ఆ వేషం వేస్తాడు. రాజకీయ పవర్ కొరకు బయటకు వచ్చేస్తాడు. బాగుపడాలంటే దేవుడు ఉన్నాడు... మోదీ కాపాడలేడు నిన్ను. గాంధీ ప్రాణం పెట్టాడు కానీ అమ్ముడు పోలేదు... అంబేద్కర్ మంత్రి పదవిని కాళ్ళతో తన్నాడు కానీ అమ్ముడు పోలా... ఎన్టీ రామారావు అధికారం పోయిన తర్వాత మనోవేదనతో ప్రాణం పెట్టాడు కానీ అమ్ముడు పోలా. వాళ్ళ కాలి గోరు తీయడానికి మీరందరూ పనికొస్తారా? సెక్యులరిజమే నడుస్తుంది... కమ్యూనలిజం నడదు... దేవుని ఉగ్రత వచ్చిందా నీ గుండె ఆగి నిమిషంలో పోతావ్! హిందూస్, ముస్లిమ్స్, క్రిస్టియన్ మధ్య గొడవలు పెట్టకండి... ప్రపంచ శాంతి దూత అయిన ఈ కేఏ పాల్ ను చూసి నేర్చుకోండి" అంటూ పాల్ వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా, అనుమతి లేని చర్చిలపై చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఫిబ్రవరి 10న జీవో జారీ చేశారంటూ కేఏ పాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కు చట్టాలపై అవగాహన లేదని, మత స్వేచ్ఛను ఆయన ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రజలు సీరియస్ గా తీసుకోవద్దని, ఆయన మాటలకు విలువ లేదని అన్నారు. ప్రపంచ శాంతి కోసం తాను చేసిన కృషిని పాల్ గుర్తు చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడానికి తాను గతంలో చేసిన ప్రయత్నాలను వివరించారు. ప్రస్తుతం తాను దేశంలో ఉండటం వల్ల ఆ ప్రయత్నాలు కొనసాగించలేకపోతున్నానని ఆయన అన్నారు. తన రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని ప్రజలకు తెలియజేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని పాల్ స్పష్టం చేశారు.

## రాళ్ళబూదుగూరు శ్రీకోదండ రామస్వామి....
# రతోత్సవవంలో పాల్గొన్న భువనమ్మ



శాంతీపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 14: కుప్పం నియోజకవర్గం శాంతీపురం మండలం లోని రాళ్ళబూదుగూరు శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాల లో భాగంగా చరిత్ర కలిగిన రాతి చక్రాల రథోత్సవం కు శుక్రవారం ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు సతీమణి నారా భువనమ్మ హాజరై మొదట దేవా లయం సందర్శించి పూజాది కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వామి వారి రాతి చక్రాల రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్,ఏ.పీ.ఎస్. ఆర్టీసీ వైస్ చైర్మెన్ మునిరత్నం,మాజీ ఎం.ఎల్.సీ.జీ.శ్రీనివాసులు రాష్ట్ర తెలుగు దేశం నాయకులు బీ.ఆర్.డాక్టర్.సురేష్ బాబు, గోపినాథ్,స్ధానిక నాయకులు చుట్టు ప్రక్కల గ్రామాలు భక్తాదులు పాల్గొన్నారు.

## రూప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో
# ఉచిత వైద్య శిబిరం



శ్రీకాళహస్తి,చిత్తూరుఎక్స్ ప్రెస్,మార్చి 14: శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం తాటి పర్తిపంచాయతీ కల్లి పూడి గ్రామంలో వెలసియున్న చెంచు మహాలక్ష్మిఅమ్మ వారి పవిత్రవోత్సవాలు కార్యక్రమం సందర్భంగా రూప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిర కార్యక్రమం. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ నిర్మల వాసుదేవ నాయుడు, ఉచిత వైద్య శిబిరానికి రిబ్బన్ కటింగ్ చేసి, సహచర మిత్రులైన డాక్టర్లతో సహాయంతో సుమారు 2000 మంది ఉచిత వైద్య సేవలు అందించారు .రక్త పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య కుమార్ రెడ్డి, డాక్టర్ నారాయణ, డాక్టర్ రాధా, డాక్టర్ కృష్ణకుమార్, వైసిపి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నం నిర్మల వాసుదేవ నాయుడు, సర్పంచ్ కోగిల నాగేంద్ర,ఆలయ కమిటీ సభ్యులు, పెరుమాళ్ రెడ్డి, గోపిరెడ్డి, ముని రాజారెడ్డి, మురళి మోహన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా .....
# అన్న సమర్పణ కార్యక్రమం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: శ్రీకాళహస్తి పట్టణం తేరు వీధిలోని దేవస్థాన బస్ షెల్టర్ నందు పౌర్ణమికి సందర్భంగా జెడ్. పి.హెచ్ బాయ్స్ హైస్కూల్ 1994 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్ర బృందం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. పౌర్ణమి , బిష్మా ఏకాదశి సందర్భంగా ఈ అన్న సమారాధన కార్య క్రమంలో నిర్వహించడం చాలా సంతోషం గా ఉంది అని మిత్ర బృందం వారు తెలియ జేసారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి నైవేద్యం హారతి సమర్పించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సుమారు ఈ అన్నదాన కార్యక్రమంలో 300 మంది పైగా భక్తులు పాల్గొన్నారు. గత మూడు సంవత్సరా లుగా ప్రతి పౌర్ణమికి జెడ్. పి. హెచ్. ఎస్ 1994 టెన్త్ బ్యాచ్ఆత్మీయమిత్రులందరి సహాయసహకా రాలతోదిగ్విజయంగా నిర్వహించబడుతున్నదని తెలిపారు. మహత్కర పుణ్య కార్యంగా భావించి ఎస్ఎస్సి 1994 మిత్ర బృందం అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు.

## కాన్నుల పండుగ గా...
# శ్రీ కోదండ రామస్వామి రాతోత్సవం

శాంతీపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: రాళ్ళబూదుగూరు లోని శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాల లో భాగంగా శుక్రవారం స్వామి వారి రాతి చక్రాలు కలిగిన తేరు ను అత్యంత సుందరంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహాలను తేరు పై మాడ వీధుల్లో భక్తి శ్రద్ధలతో,శ్రీ రామ నామాలను స్మరిస్తూ ,రామలక్ష్మణ,అంజనేయ వేషదారణ ధరించి,కోలాటలు,పండరి భజనలతొ,మంగళ వాయిద్యాలుతొ,కేరళ డ్రమ్స్ మధ్య ఊరేగించారు. భక్తులు అరటి పళ్ళు,దర్భ, ఉప్పు మిరియాలు రాతోత్సవం పై చల్లి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం అందిచినారు. ఈ కార్యక్రమం లో చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శాస్త్రోక్తంగా చెంచుమహాలక్ష్మి పవిత్రోత్సవాలు





శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ కల్లిపూడి గ్రామంలో వెలసిన చెంచుమహాలక్ష్మి అమ్మవారి పవిత్రోత్సవాలు శు క్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చెంచుమహాలక్ష్మి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాగా చెంచుమహాలక్ష్మి పవిత్రోత్సవాలు పురస్కరించుకుని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల్లో మెహర్, ధన, బాలాజీ రెడ్డి, మునిచంద్ర, భక్తవత్సలరెడ్డి, పేట శేఖర్, హేమంత్, సురేష్, గౌతమ్, ముని రాజా, శీనయ్య, రవి, సంపత్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీనరసింహస్వామి 10వ వార్షికోత్సవ ఉత్సవాలు



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: ఎస్ఆర్ పురం మండలం మంగుంట గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పదో వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు మార్చి 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలను ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక హెూమాలు అభిషేకం నిర్వహించారు 14వ తేదీ చక్రస్నానం ఘనంగా నిర్వహించారు ఉదయం సుప్రభాతం పుణ్యా వచనం కలశారాధన అభిషేకం కలశా స్థాపన మహా శాంతి హెూమం సంపూర్ణ హుతి, మహా వంశ హారతి చక్రస్థానం నిర్వహించారు ఈరోజు అన్నదాన ఉభయదారులుగా దామోదర్ రెడ్డి కటిక పల్లి సర్పంచ్ మార్కొండయ్య వ్యవహరించారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి సర్పంచ్ రూప శేషాద్రి రెడ్డి,మంగుంట మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి మారయ్య మంగుంట ఆర్గానిక్ రైతు శేషాద్రి రెడ్డి తాతి రెడ్డి వంశిస్థులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం





వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం వరదయ్యపాలెం మండలం బస్టాండ్ నందు జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వ ర్యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సంధ్భంగా వరదయ్య పాలెం నందు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ వంద మందికి అన్నదాన కార్య క్రమం నిర్వహించడం జరిగింది అనంతరం జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు మాట్లా డుతూ జనసేన పార్టీ స్థాపించి 12 సంవ త్సరాలు అవుతున్నా సందర్భంగా కార్య కర్తలతో ఆవిర్భావ దినోత్సవ పండగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించినపాటి నుంచి రాష్ట కోసం రాష్ట ప్రజల భవిష్యత్తు కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ ఎంఎల్ఏ గా కూడా గెలవలేదు అనే స్థాయి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం స్థాయి హెూదాకి రావడమే కాక పదవి అంటే హెూదా కాదు ప్రజలు మనకు ఇచ్చిన భాధ్యత అని నమ్మే గొప్ప నాయకత్వంలో మేము అంత కలిసి పని చేస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉంది అలాగే రాబోవు రోజులో జనసేన నాయకులు విరమహిళలు కార్యకర్తలు అందురు కలిసి పార్టీ ని నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం దిశగా అందరం కలిసి పార్టీ నీ ముందుకు తీసుకెళ్తామని అయ్యాన అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, శ్రీధర్, దొడ్డి శేఖర్, రెడ్డి శేఖర్, చిరంజీవి, శేఖర్, సాగర్,శిరీష్, షాభన, గురునాథ్,సాయి కూటమి నాయకులు నిర్మల్, శ్రీను నాయుడు, కర్ణకర్ నాయుడు, సిద్దలయ్య,డిల్లిరాయల్, మునిభూషనమ్మ, తదితరాలు పాల్గొన్నారు.


## పదవ తరగతి విద్యార్థులకు ....
# వీడ్కోలు సమావేశం నిర్వహించిన హాస్టల్ వార్డెన్

వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 14: వీకోట మండలం వీకోట పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహమునందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు హాస్టల్ వార్డెన్, సిబ్బంది, సహచర విద్యార్థులు అందరూ కలిసి పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి, వారిని ఆనందపరుస్తూ వారు గత ఐదు సంవత్సరాల నుండి హాస్టల్లో గడిపినటువంటి మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఒకరిని ఒకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ వసతి గృహంలో గడిపిన రోజులు కలిసి మెలిసి నడిచిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య పరవశించినారు. ఈ సందర్భంగా హాస్టల్లోని విద్యార్థులందరికీ వార్డెన్ మరియు సిబ్బంది మంచి విందు ఏర్పాటు చేసినారు.



## కోదండరామస్వామి రాథోత్సవం కార్యక్రమంలో భక్తులతో పాటు ....
# పాల్గొని స్వామివారి రథన్ని లాగిన నారా భువనేశ్వరి





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి కుప్పం లో పర్యటించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు విమానాశ్రయం చేరుకొని అక్కడినుండి రోడ్డుమర్గంలో శాంతిపురం మండలం రాళ్ళబుదు గురు గ్రామంలో వెలసిన కోదండరామ స్వామి బ్రహ్మోత్సవల్లో పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అత్యంత వైభవంగా నిర్వహించిన బ్రహ్మ రాథోత్సవం కార్యక్రమంలో భక్తులతో పాటు పాల్గొని స్వామివారి రథన్ని లాగారు. ఎంతో చరిత్ర కలిగిన కోదండరామస్వామి బ్రహ్మోత్సవల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తమ గ్రామంలో నిర్వహిస్తున్న స్వామి వారి రాథోత్సవం లో పాల్గొన్న భువనేశ్వరి కి ఆలయ పండితులు వేద మంత్రాలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు. అంతకుముందు నియోజకవర్గం కి విచ్చేసిన భువనేశ్వరికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఘనంగా స్వాగతం పలికారు. అక్కడినుండి కదిరిముతనపల్లి గ్రామంలో కురభ కులస్తులు ఆరాధ్య దైవం సిద్దేశ్వర స్వామి పెద్ద దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు. 12 సంవత్సరాలకు ఒక్కసారి జరుపుకునే ఈ దేవర కి కురభ కులస్తులు భారీగా తరలివచ్చారు. సుమారు 5 లక్షల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ థో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. ఇంత భారీ సమూహం కుప్పం ప్రాంతంలో చేరడం అరుదు. కురబ లకు ఎంతో ప్రాముఖ్యం ఉన్న ఈ దేవర లో తాను పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని నారా భువనేశ్వరి అన్నారు.



## భువనమ్మ కు కుప్పం ....
# టీ. డీ.పీ.నేతలు ఘన స్వాగతం




శాంతీపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: కుప్పంనియోజకవర్గం శాంతిపురం మండలం రాళ్ళబుదుగురు,కదిరి ముత్తన పల్లి గ్రామాలలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గ సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి నారా భువనే శ్వరమ్మ కుప్పం నియోజకవర్గానికి విచ్చే సిన సందర్భంగా కర్ణాటక సరిహద్దు గ్రామా లలో టిడిపి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్లశ్రీకాంత్ ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ ముని రత్నం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి డాక్టర్ సురేష్ బాబు, కుప్పం నియోజ కవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు నారాభువనేశ్వరి కి మంగళ హారతులు అందించి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న .....
# రెండు వాహనాలకు జరిమానా



గంగాధర నెల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక విధానంలో కొంతమంది అక్ర మార్కులు అధికార నాయకుల అండదండ లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పోలీసు ఉన్నతాధికారులకు వచ్చిన



రహస్య సమాచారంతో జీడి నెల్లూరు ఇన్చార్జి సిఐ శ్రీని వాసంతి తమ సిబ్బంది తో వెళ్లి ముక్కళ్లతూరు వద్ద నీవా నదిలో జెసిబి తో ఇసుక ట్రాక్టర్కు నింపుతుండగా జెసిబి ని,ట్రాక్టర్ను సీజ్ చేశారు, సీజ్ చేసిన వాహనాలను స్థానిక తాసిల్దార్ కు అప్పగిం చారు,దీంతో తాసిల్దార్ చంద్రశేఖర్ ప్రభు త్వ జీవో ప్రకారం మొదటి పట్టుబడినందు కు జెసిబికి 50 వేల రూపాయలను,ట్రాక్టర్ కు 10వేల రూపాయలు జరిమానా విధించి నట్లు తాసిల్దార్ తెలిపారు.

## గ్రామాల్లో ఘనంగా ....
# కదిరి పౌర్ణమి ఒక్క పొద్దులు.



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 14: వీకోట మండలంలోని అనేక గ్రామాల లో నేటి కదిరి పౌర్ణమి రోజు ప్రత్యేక తను పురస్కరించుకొని నరసింహ స్వామి ఇలవేల్పు అయినటువంటి, కుటుంబాలు వారి వారి స్తోమతను బట్టి బంధుమిత్రులను ఆహ్వానించి గ్రామంలో కాకుండా గ్రామ శివారు లోని పంట పొలాల మధ్యన స్వామి వారి పేరు మీదుగా పూజాది కార్య క్రమాలు నిర్వహించి నరసింహస్వామి వారికి ధూప దీప నైవేద్యాలు సమ ర్పించి అనంతరం గ్రామస్తులంతా కలిసి వనభోజనం స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రల వుతున్నారు. ఇందులో భాగంగా గెస్తంపల్లి గ్రామం లో నరసింహస్వామి ఇలవేల్పు అయినా కుటుంబాలు శుక్రవారం రోజు కదిరి నరసింహస్వామి పూజలునిర్వహించి బంధుమిత్రులకు అన్న ప్రసాదాలు వితరణ చేసినారు.

## కుప్పం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ......
# గుర్తు తెలియని వ్యక్తి మృతి..

కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి14: కుప్పం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు మరియు కుప్పం పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు మృతి చెందిన వ్యక్తి వివరాల పై హారతిస్తున్నారు. మృతుడి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది..



# జానపద,పురాతన రాతప్రతులపై అవగాహన జాతీయ సదస్సు ముగింపు సభ






గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో మూడు రోజులు పాటు నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం రోజు ముగిసినది ముగింపు సభలో కీలకోపాన్యాసకులు ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాన్యుస్క్రిప్ట్‌లు, జానపదులకు సంబంధించిన ఎస్. ఎం కత్రే ఆనాడు ఆయన రాసిన గ్రంథపరిష్కరణ చేశారు. సి.పి. బ్రౌన్ చేసిన కృషి అనిర్వచనీయమైనది. సుట్టంకరగారు 246 మహాభారత గ్రంథాలను పరిశీలించి సరైన గ్రంథపరిష్కరణ చేశారు. వేటూరి, మానవల్లి చేసిన కృషి గొప్పది. అన్ని చేత్తో రాస్తారు. కలం, సుత్తి, పెయింటింగు బ్రెష్ మొదలైనటువంటి చేయడానికి చేయి తిరిగుండాలి. గ్రంథపరిష్కరణ చేయడంలో నిశితదృష్టి వుండాలి. రాసేపద్ధతులు , చదివే పద్ధతులు భిన్నంగా వుంటాయి. తాళపత్ర గ్రంథపరిష్కరణ చేసేటపుడు పదాలను గుర్తించడం కోసం ప్రయత్నం చేయాలి. గిరిజన జానపద సాహిత్యం తమ చుట్టు వున్న జీవరాశిని వర్ణించడం జరుగుతుంది. తిరుమల రామచంద్ర చేసిన కృషి అనిర్వచనీయం. చిత్ర ప్రదర్శనలో అనేక విషయాలు మిగిలిన వారికి సూచిక వాడేవారు. రంగులు ప్రాచీన రాతప్రతుల చిత్రాల లిపి అనేక పరిణామాలు వచ్చాయి. మాన్యుస్క్రిప్ట్‌ల పై మూడురోజుల సదస్సు జరగడం ముదావహం. ఆచార్య వి. కిరణ్ కుమార్ రిజిస్ట్రార్ వారు మాట్లాడుతూ జానపదులు, మాన్యుస్క్రిప్ట్‌లు పై అవగాహన సదస్సు నిర్వహించడం ద్వారా వాటికి సంబంధించిన జ్ఞానం పొందడం గర్వకారణంగా వుందని తెలియజేశారు. ఆచార్య కే. పి. ఉమాపతి డైరెక్టరు , శిల్పకళాశాస్త్రం మన సంస్కృతి భక్తి తత్వం మానవుని స్వంత ఆలోచన దృక్పథం నుండి వచ్చినవి. టెంపుల్ ఆర్కిటెక్చర్ టివియస్ కుంభకోణంలో పనిచేస్తున్నపుడు గమనించాను. వేదకాలంలో వచ్చిన రససిద్ధాంతం 1960 శిల్పకళాశాస్త్రం పై పుస్తకం వచ్చింది. శాసనాలపై చిత్రాలు హొయసల కాలంలో వచ్చిన శిల్పకళ అద్భుతమైనది. దేవాలయంలో తాత ముత్తాతల చెక్కిన చిత్రాలు వున్నాయి. 2007 సంవత్సరంలో కుటుంబసమేతంగా మాన్యుస్క్రిప్ట్‌లున్న కేంద్రాన్ని సందర్శించినపుడు రేకు శాసనాలు, పేపరు మాన్యుస్క్రిప్ట్‌లున్నాయి .
ఒకతరం నుండి మరో తరానికి చెందిన వ్యక్తుల పేర్లున్నాయి. మాన్యుస్క్రిప్ట్‌లకు సంబంధించిన జ్ఞానం ఒక తరం నుండి మరో తరానికి అంది. రథాలను ఒక్కోసారి 500 మంది లేదా అంతకంటే ఎక్కువమందు మోస్తారు. ఒక్కో చెక్కను బట్టి వుంటుంది. శిల్పకళాశాస్త్రానికి సంబంధించిన తాళపత్రాలున్నాయి. ఒరిస్సాలో కొన్ని తాళపత్రాలున్నాయి. తాడిపత్రిలో దేవాలయచిత్రాలున్నాయి. వంటపాత్రలపై చిత్రకళా దృశ్యాలను పిపిటి ద్వారా ప్రదర్శించారు. ఆచార్య ఎన్ . భక్తవత్సల రెడ్డి గారు మాట్లాడుతూ మాన్యుస్క్రిప్ట్‌లపై నిర్వహించిన సదస్సు నేటి పరిశోధకులకు ఉపయోగపడుతుంది. ఎలా తాళపత్రాలపై ఎలా రాస్తున్నారో తెలుసుకోగలుగుతారు. పంటలు పండించడానికి కొన్ని పద్ధతులున్నట్లే మాన్యుస్క్రిప్ట్‌లు రాయడానికి పద్ధతులున్నాయి. తెలంగాణ ప్రాంతంలో గమనించినపుడు గ్రామవాసులు తమ గృహంలోని ప్రధాన గది నైరుతి వైపున వుంటుంది. తాళ పత్రాలు , జానపద గేయాలు , శాసనాలు ఒక క్రమంలో వుంటాయి. నేదునూరి గంగాధరం జానపద సాహిత్యం , సామెతలు అపారంగా సేకరించారు. మౌఖిక సాహిత్యాన్ని సేకరించి భద్రపరుచుకోవాలని తెలియజేశారు. ఆచార్య డి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ మూడురోజులపాటు జరిగిన సదస్సులో పాల్గొనడం వలన జ్ఞాన సముపార్జించుకోడానికి ఎంతో సహకరించింది. మాన్యుస్క్రిప్ట్‌ల సేకరించి జానపద సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు. వృత్తి కళాకారులు తమ జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం వుంది. మాన్యుస్క్రిప్ట్‌ల పై ఫోరమ్స్ జరిగాయి. మాన్యుస్క్రిప్ట్‌ల పై దాదాపు 30 పరిశోధన పత్రాలు సమర్పించారని సదస్సు సంచాలకులు ఆచార్య కె. శ్యామల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పడిపోతున్న పులులు, సింహాలు

గాంధీనగర్ : క్రమంగా తగ్గిపోతున్న పులుల సంతతి పరిరక్షణలో గుజరాత్ లోని గిర్ అభయారణ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఆసియాటిక్ సింహాల సంరక్షణకు అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే.. రాష్ట్రంలోని పులులు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 చివరికి గత రెండేళ్లలో రాష్ట్రంలో 286 సింహాలు చనిపోయాయని గుజరాత్ ప్రభుత్వం అసెంబ్లీలో అంగీకరించింది. వాటిలో 228 సహజ కారణాల వల్ల మరణించగా, 58 అసహజ మరణాలు సంభవించాయని తెలిపింది. ఈ సంక్షోభం చిరుతపులి సంతతికి కూడా విస్తరించినట్లు గణాంకాలతో సహా వెల్లడించింది. చిరుతల్లో గత రెండేళ్ల కాలంలో 456 మరణాలు సంభవించినట్లు గుర్తించిన అధికారులు.. వాటిలో 303 సహజ కారణాల వల్ల, 153 అసహజ కారకాలతో ప్రాణాలు కోల్పోయాయని ప్రకటించిందిగిర్ అభయారణ్యం ద్వారా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్న గుజరాత్ రాష్ట్రంలోని ఏటికేటా.. సింహాలు, పులుల్లో అసజహ మరణాల సంఖ్య పెరుగుతుండడం కలవరపెడుతోంది. ఇదే విషయమై ప్రతిపక్ష ఎమ్మెల్యే శైలేష్ పర్మార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ గణాంకాలను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వివరణ ఇచ్చారు. రెండేళ్ల క్రితం అంటే 2023లో మొత్తంగా 121 సింహాల చనిపోగా, 2024 నాటికి ఆ సంఖ్య 165కు పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ మరణాల్లో పెద్ద సింహాలతో పాటు వాటి పిల్లల్లోనూ మరణాలు కనిపిస్తున్నాయని తెలిసింది. గుజరాత్ అధికారుల నివేదిక ప్రకారం.. 2023 నాటి మరణాల్లో.. మొత్తం 58 పెద్ద సింహాలు చనిపోగా, మరో 63 సింహపు పిల్లలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. ఇక.. 2024 నాటికి ఈ సంఖ్య 85 సింహాలకు పెరగగా.. మరో 80 సింహపు పిల్లలు మృత్యువాత పడ్డాయని తెలిపింది.సింహాల మరణాల్లో సహజ మరణాలు, అసహజ మరణాలుగా వర్గీకరించిన అధికారులు.. సహజ కారణాల వల్ల 102 పెద్ద సింహాలు, 126 పిల్లలు మరణించినట్లు తెలిపారు. అదే సమయంలో అసహజ రీతిలో చనిపోయినట్లుగా గుర్తించిన సింహాల్లో 41 పెద్ద సింహాలు, 17 సింహపు పిల్లలు ఉన్నాయని, ఇవ్వన్నీ అసహజ రీతుల్లో మృత్యువాత పడడమే ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు.మొత్తంగా భారత్లో తరిగిపోతున్న సింహాలు, పులల సంరక్షణకు ఎన్నో చర్యలు తీసుకుంటున్నా.. మరోవైపు అంతే స్థాయిలో సంక్షోభం ఇబ్బంది పెడుతోందని అంటున్నారు. ఈ గణాంకాలు గుజరాత్ రాష్ట్రంలో పెరుగుతున్న సంక్షోభానికి ఉదాహరణలు అని చెబుతున్నారు. గుజరాత్ సింహాల సంఖ్య పరిరక్షణ, ఆవాసాల ముప్పుల గురించి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని అంటున్నారు. సింహాల మరణాల విషయమై ఆందోళనలు కలిగించే విషయాల్ని వెల్లడించిన తర్వాత.. గుజరాత్ ప్రభుత్వం శాసనసభలో చిరుతపులి మరణాలపై ఆందోళనకరమైన గణాంకాలను వెల్లడించింది. 2023లో 225 చిరుతపులుల మరణాలను ప్రభుత్వం నివేదించింది. ఆ మరుసటి ఏడాది 2024లో మరణాల సంఖ్య స్వల్పంగా పెరిగి 231కి చేరుకున్నట్లు తెలిపింది.రాష్ట్రంలోని చిరుతు పులలో 2023లో 154 పెద్ద చిరుతపులులు, 71 పిల్లలు మరణించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే.. 2024లో 162 చిరుతపులులు, 69 పిల్లలు చనిపోయినట్లుగా రికార్డులు వెల్లడిస్తున్నాయి. వీటిలో సహజ కారణాల వల్ల 201 పెద్ద చిరుత పులులు, 102 పిల్లలు మరణించినట్లుగా గుర్తించారు. మొత్తం 303 మరణాలు సంభవించాగా.. వాటిలో 115 చిరుత పులులు, 38 చిన్న కూనలు అసహజ రీతుల్లో చనిపోయినట్లుగా తెలిపారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో...
## ఆలయ బ్రహ్మోత్సవాలు



పులిచెర్ల, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజు శుక్రవారం స్వామి వారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు .ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా



అలంకరించి పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారు సూర్యప్రభ వాహనంలో పురవీధుల్లో మంగళ వాయిద్యాలు. గోవిందా గోవిందా అంటూ భక్తుల నామస్మరణ తో వి హ రించారు.. ఆలయ ప్రధాన అర్చకులు అనంతకుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దారులుగా కరణీకం సంఘం వారు వ్యవహరించారు.. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# జనసేన పార్టీకి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి శుభాభి నందనలు. ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం. మార్చి 14న శుక్రవారం పిఠాపురంలో ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న జనసేన పార్టీ కి ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం శుభాకాంక్షలు తెలిపారు. శుక్ర వారం ఉదయం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీ ద్వారా 20 మంది అభ్యర్థులను నిలబెట్టిన అన్ని స్థానా లలో విజయడంకా మోగించి రాష్ట్రంలో చరిత్ర సృష్టించిన జనసేన ని శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ కి హార్దిక శుభాభినందనలు తెలియజేశారు.గత ఏడాది జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో తన గెలుపునకు జనసేన పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులతో పాటు గ్రామ స్థాయి కార్యకర్తలు అందరు సమిష్టిగా, అంకితభావంతో పని చేశారని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలకు




ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ క్రమంలో జనసేన పార్టీకి, ఆ పార్టీ అధ్యక్షులు మరియు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కి మరొక్కసారి శుభాకాంక్షలు తెలిపారు.

## పత్రికా కథనాలపై స్పందించిన.....
# ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్

### తాను ఎప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే వ్యక్తిని డాక్టర్ వి.ఎం థామస్

### నా వ్యక్తిగత సహాయకులు తప్పు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటా ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్

ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 14: చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పత్రికా కథనాలపై స్పందించిన జీడి నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డాక్టర్ వి.ఎం థామస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక కొంతమంది నాయకులు కుతంత్రాలు పన్ని కొంతమంది పత్రిక విలేకరులను వలలో వేసుకొని తప్పుడు కథనాలను రాయిపిస్తున్నారని మండిపడ్డారు. తాను పి ఏ గాని తనతో ఉండే నాయకులు తప్పు చేస్తే ఆధారాలతో సహా తనకి ఇస్తే చర్యలు తీసుకుంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మీడియా మిత్రులు సహకరించాలని కోరారు. ఇలాంటి కథనాలను ప్రచురించకండి అని తాను ఎప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని అన్నారు. నాపైన మరియు వ్యక్తిగత సహాయకులు పైన నిరాధారిత ఆరోపణలు చేయడం తగదని ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్న కొంతమంది పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గంలో కొంతమంది పగలు టిడిపి రాత్రి వైసిపి భజన చేస్తున్నారు... రాత్రి అయితే తొట్టి గ్యాంగ్ 90 ఎం.ఎల్ వేసి ఇలాంటి తప్పుడు కథనాలు రాయిస్తున్నారు మీరు ఎన్ని తప్పుడు కథనాలు రాసిన నా లక్ష్యం పేదల అభివృద్ధి కోరుకుంటుంది అని ఎమ్మెల్యే డాక్టర్



తెలిపారు.

# బాబుపై కేడర్ గుర్రు...లోకేశ్ తో షేర్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నట్లు కనపడుతుంది. ఆ పార్టీ సోషల్ మీడియా లో పోస్టులు చూస్తుంటే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు బీజేపీకి మరింత లొంగిపోవాల్సిన అవసరం ఏముందని పలువురు ముఖ్య కార్యకర్తలు కూడా ప్రశ్నిస్తున్నారు. అందుకు ప్రధాన కారణం సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే. బీజేపీ సభ్యుడే అయినప్పటికీ తమ మద్దతు లేకపోతే బీజేపీ కనీసం ప్రతిపాదనకు అవసరమైన సంఖ్యాబలం కూడా లేదన్నది కార్యకర్తల వాదన. అలాంటి సమయంలో గతంలో తమపై వ్యతిరేకంగా వ్యవహరించిన సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తుంటే ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసే ముందు చంద్రబాబు నాయుడు ఈ నెలలో ఢిల్లీకి వెళ్లి వచ్చారు. అక్కడ అమిత్ షాను కలసి వచ్చారు. అప్పుడే సోము వీర్రాజు పేరు వచ్చినట్లు చెబుతున్నారు. అయితే చంద్రబాబు నాయుడు ఒకింత అభ్యంతరం చెప్పినప్పటికీ తమ పార్టీ వ్యవహారమని, ఇందులో తమకు సహకరించాలని అమిత్ షా కోరడంతో చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందని ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ కార్యకర్తలు మాత్రం వినడం లేదు. సోము వీర్రాజును చంద్రబాబు వ్యతిరేకిగానే తాము భావిస్తామని, ఆయన పదవి నుంచి తొలగిన తర్వాత మాత్రమే కూటమి ఏర్పడిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. రాజధాని అమరావతికి కూడా నాడు వ్యతిరేకంగానే సోము వీర్రాజు పావులు కదిపారని, అప్పుడు చలో అమరావతికి పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చినా సోము వీర్రాజు కేంద్ర నాయకత్వంతో చెప్పి దానిని సమర్థంగా అడ్డుకోగలిగారన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. పైగా చంద్రబాబు వల్లనే ఏపీలో బీజేపీ బలోపేతం కాలేదన్న సోము వీర్రాజు కామెంట్స్ తో కూడిన వీడియోలు కూడా పోస్టు చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తికి సహకరించాల్సిన అవసరం ఏముందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. దీనివల్ల పార్టీ కార్యకర్తల్లోనే కాదు ఓటు బ్యాంకు గా ఉన్న జనంలో కూడా కొంత అసంతృప్తి ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాగే కొనసాగితే ఇంకెంత మందికి అవకాశాలు ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. కేంద్రానికి మన అవసరం ఎంత ఉందో తెలియంది కాదని, అలాగే మనకూ కేంద్ర ప్రభుత్వం అవసరం ఉందని, అంత మాత్రాన లొంగిపోవడం ఎందుకని తెలుగుతమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. ఈరోజు సోము వీర్రాజు వస్తారు. రేపు జీవీఎల్ వస్తారు. ఎల్లుండి విష్ణువర్ధన్ రెడ్డి రారన్న గ్యారంటీ ఏముందంటూ చంద్రబాబును క్యాడర్ ను నిలదీస్తుండటంతో నేతల నుంచి అధినాయకత్వం వరకూ తలలు పట్టుకుంటున్నారు. కేవలం నిధుల కోసం కేంద్రం వద్ద చేతులు కట్టుకుని కూర్చుకునే కంటే అభ్యంతరం చెప్పి మరొకరికి అవకాశం ఇప్పించి ఉంటే బాగుండేదని సూచించారు. మరికొందరు ఒక అడుగు ముందుకేసి చంద్రబాబు బీజేపీ చేతిలో బందీగా తయారయ్యారంటూ కూడా కామెంట్స్ పెడుతున్నారు. ఇది పార్టీ నాయకత్వానికి ఇబ్బందికరంగా మారిందనే చెప్పాలి. మంత్రి నారా లోకేశ్ కు ఎక్కువ మంది క్యాడర్ తమ మనసులో బాధను చెప్పుకుంటుండటం విశేషం.

## రాజకీయాల్లో హుందాతనం...
## మిస్సవుతోందా

హైదరాబాద్ : రాజకీయాల్లోహుందాతనం పాటించాలి. సభా మర్యాదలను గౌరవించాలి. సభా సాంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోవాలి. అయితే ఏపీలో ఆ పరిస్థితి లేదు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదు. దీంతో తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే కానీ సభకు రానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. కనీసం ఆయన స్పీకర్ ఎంపిక సమయంలో కూడా సభకు హాజరు కాలేదు. స్పీకర్ ఎంపికలో ప్రతిపక్ష నేతదే కీలక పాత్ర. ఒకవైపు ప్రభుత్వ అధినేత, రెండో వైపు ప్రతిపక్ష నేత కలిపి స్పీకర్ ను గౌరవప్రదమైన కుర్చీలో కూర్చోబెట్టాల్సి ఉంటుంది. ఈ సాంప్రదాయానికి డుమ్మా కొట్టారు జగన్మోహన్ రెడ్డి.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత శాసనసభకు హాజరయ్యారు జగన్మోహన్ రెడ్డి. పులివెందుల శాసన సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. కొద్దిసేపటికి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అటు తరువాత ఆయన సభకు హాజరు కాలేదు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడం వల్లే తాను సభకు హాజరు కాలేదని తేల్చి చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే వరుసగా 60 రోజులపాటు సభకు హాజరు కాకుంటే అనర్హత వేటు పడుతుందని చెప్పుకొచ్చారు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు. దీంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యారు. అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేశారు. పది నిమిషాలు సభలో కూర్చున్నారు. అటు తరువాత సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. కనీసం గవర్నర్ ప్రసంగాన్ని కూడా వినలేదు.అయితే తెలంగాణ శాసనసభకుహాజరయ్యారు బిఆర్ఎస్ పక్ష నేత కెసిఆర్. 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

## నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్న పాలకులు......
# ఉపాధైనా చూపండి నిరుద్యోగ భృతి అయిన ఇవ్వండి.

### పాలక ప్రభుత్వాలను ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్

కడప, ,మార్చి 14: ఎన్నికల ముందు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి పాలకులు నేడు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ తెలిపారు. శుక్రవారం టీచర్స్ బిల్డింగ్ కార్యాలయంలో నిరుద్యోగ వ్యతిరేక సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడుతూ నేడు భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసు, టీచర్, సైన్యం ఉద్యోగాలు మినహా మిగతా అన్ని ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ ఉద్యోగాలు మాత్రమే ఇస్తున్నారని, పర్మినెంట్ ఉద్యోగాలు కనుమరుగు చేశారని ఆయన విమర్శించారు. 2017 నుండి "మేక్ ఇన్ ఇండియా నినాదం" నరేంద్ర మోడీ అమలు చేస్తానని, 2014 ఎన్నికల ముందు దేశవ్యాప్తంగా జరిగిన బహిరంగ సభల్లో దేశ ప్రజలకు నరేంద్ర మోడీ బిజెపి హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైందని వారు ప్రశ్నించారు. 2019 ఎన్నికల ముందు మేక్ ఇన్ ఇండియా నినాదం ఇచ్చి మరొకసారి దేశ యువతను మభ్య పెట్టారని ఆచరణలో అది బూటకమని తేలింది అన్నారు. 2024 ఎన్నికల్లో నరేంద్ర మోడీ పూర్వకపు మాటలు నీటి మూటలని తెలుసుకున్న యువత బిజెపికి నరేంద్ర మోడీకి ఉన్న 303 ఎంపీ సీట్ల నుండి 240 సీట్లకు తగ్గించారని ఆయన తెలియజేశారు. దేశ ప్రజలు యువత వాస్తవ పరిస్థితుల నుండి నిర్ణయాలు తీసుకుంటారు తప్పు భ్రమలు దీర్ఘకాలం ప్రజలను ప్రభావితం చేయలేవని వారు తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి జరగకుండా, ప్రభుత్వ ఉద్యోగాలు పెరగకుండా దేశాభివృద్ధి సాధ్యపడదని వారు గుర్తు చేశారు. నేడు సెల్ ఫోన్లు ప్రతిరోజు ప్రతి యువకుడు యువతి 2018 సార్లు టచ్ చేస్తున్నారని ఒక సర్వేలో తేలిందని ఇది యువత మానసిక శక్తిని బలహీన పరుస్తూ ఆందోళన గురి చేస్తోందని మానసిక శాస్త్రవేత్తలు తెలియజేస్తున్న నేటి యువతలో అవగాహన కలిగించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయి అన్నారు. సినిమాలు అశ్లీల ఇంటర్నెట్ యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని సందేశాత్మకమైన సినిమాలు సెన్సార్ బోర్డు విస్మరించిందని ప్రభుత్వాలు పాలకులు కూడా ఇలాంటి విష సంస్కృతిని అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు గుర్తు చేశారు. ఈ సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ కడప నగర కార్యదర్శి ఏ రామ్మోహన్ కార్యదర్శి వర్గ సభ్యులు బి మనోహర్ అన్వేష్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి దస్తగిరి రెడ్డి లక్ష్మీదేవి సీనియర్ నాయకురాలు ఐఎన్ సుబ్బమ్మ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్ని శివకుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి రాహుల్ తోపాటు పార్టీ నాయకులు నరసయ్య సురేష్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036